మార్కెట్‌లో ముగ్గురు ట్రేడర్లపై కేసు

- జనగామ మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి భాస్కర్ సస్పెన్షన్
- 'నమస్తే తెలంగాణ' కథనంతో సర్కార్‌లో కదలిక
- ట్విట్టర్‌లో స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- జిల్లా అదనపు కలెక్టర్‌కు ప్రశంసలు
- రెండో రోజు మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లు పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- తీరుమారని మార్కెట్ అధికారులు

మార్కెట్‌లోని ధాన్యం రాశులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ) : జనగామ వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారులు కుమ్మక్కై తక్కువ ధరకు ధాన్యం కొనుగోళ్లు చేసిన ఘటన.. రైతుల ఆందోళన.. స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అల్టిమేటమ్‌తో రాష్ట్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలను ప్రారంభించింది. 'రైతుకు దుఃఖం.. దళారికి రొక్కం'.. ధాన్యం ధర తగ్గించడంపై రైతుల ఆందోళన శీర్షికన 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి కాంగ్రెస్ సర్కార్‌లో కదలిక వచ్చింది. వ్యవసాయ మార్కెట్‌లో ఇనామ్ ఆన్‌లైన్ ట్రేడింగ్ ద్వారా జనగామకు చెందిన వీఎన్ ట్రేడర్స్ యజమాని కందుకూరి వెంకటనారాయణ, ఉమా ట్రేడర్స్ యజమాని దాస ఉషారాణి, పరమేశ్వర ట్రేడర్స్ యజమాని కందుకూరి సుజాత అతి తక్కువ ధరను కోట్ చేసి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తుండడంతో జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ చేసిన ఫిర్యాదు మేరకు జనగామ అర్బన్ సీఐ ఆ వ్యాపారులపై కేసులు నమోదు చేశారు. జనగామ ఘటనపై పత్రికలో వచ్చిన కథనంతో ట్విట్టర్ వేదిక ద్వారా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా ఉపేక్షించేది లేదని, తక్కువ ధరకు కొనుగోలు చేసిన వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం సహా నిర్లక్ష్యం వహించిన మార్కెట్ కార్యదర్శి సస్పెన్షన్‌కు ఆదేశించిన జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌ను సీఎం అభినందించారు.

క్వింటాలుకు పెరిగింది రూ.30

జనగామ మార్కెట్‌లో జరిగిన ఘటనపై స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించినా గురువారం మార్కెట్‌లో క్వింటాల్ ధాన్యానికి కేవలం రూ.30 మాత్రమే పెరిగింది. ఇనామ్ ఆన్‌లైన్ ట్రైడింగ్‌లో రూ.1,530 ధాన్యం కొనుగోలు చేసిన వ్యాపారులు సీఎం జోక్యం చేసుకున్నా కూడా క్వింటాల్ మద్దతు ధర రూ.2,200కు బదులు రూ.1,560కు మాత్రమే కొనుగోలు చేశారు. ముఖ్యమంత్రి స్పందించి, జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినా జనగామ మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్ల తీరు మారలేదు. వ్యాపారుల దోపిడీ ఆగలేదు.. యార్డులో తూతూ మంత్రంగా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి అధికారులు చేతులు దులుపుకున్నారు. తేమ, తాలు పేరుతో యాథావిధిగా ట్రైడర్లు, వ్యాపారులు రైతుల నెత్తిన శఠగోపం పెడుతున్నారు.

రైతుల పక్షాన కొట్లాడుతా.. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వరుసగా రెండోరోజు గురువారం మార్కెట్ యార్డును సందర్శించి రైతులకు అండగా నిలిచారు. రెండురోజులుగా అతి తక్కువ ధరకు ధాన్యం అమ్ముకొని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం రూ.1,800 ధర చెల్లించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. సోమవారం నుంచి రూ.2,200 కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయకుంటే రైతుల పక్షాన ముందుండి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు క్వింటాల్‌కు బోనస్ రూ.500 మాట దేవుడెరుగు కనీస మద్దతు ధరకంటే రూ.640 రివర్స్ లాస్‌కు రైతు అమ్ముకోవాల్సిన దుస్థితి దాపురించిందని మండిపడ్డారు. ఇదే సీజన్‌లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1,800, రూ.1,850, రూ.1,900 ధర చెల్లించిందని, తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని కూడా అదే ధరకు కొనుగోలు చేసిందని ఆయన గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి జనగామ ఘటనపై కేవలం కంటితుడుపు చర్యగా ట్విట్ చేసి రైతులను మోసం చేశారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థాయిలో జోక్యం చేసుకున్నా రూ.30 పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ముష్టి వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మార్కెట్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభం

జనగామ వ్యవసాయ మార్కెట్‌లో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అధికారులు ప్రారంభించారు. రైతులు 17 శాతం లోపు తేమ ఉన్న తాలు లేని ధాన్యాన్ని మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూ.2,203 వరకు అమ్ముకోవచ్చని, సాధారణ రకానికి ప్రభుత్వ మద్దతు ధర రూ.2,183 చెల్లిస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, సహకార శాఖ అధికారి రాజేందర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారి రోజారాణి, జిల్లా మేనేజర్ ప్రసాద్, మార్కెటింగ్ శాఖ అధికారి నరేంద్ర, మార్కెటింగ్ శాఖ సెక్రటరీ భాస్కర్, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

వడ్లలోని తేమ శాతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

వడ్లను బస్తాల్లో నింపుతున్న మార్కెట్ హమాలీ కార్మికులు

జనగామ పట్టణంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు


ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ఘనంగా రంజాన్

- ఈద్గాలు, మసీదుల్లో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- ఒకరికొకరు అలయ్‌బలయ్‌తో శుభాకాంక్షలు
- ఈద్ ముబారక్ తెలిపిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : జనగామ జిల్లా వ్యాప్తంగా ఈద్-ఉల్-ఫితర్(రంజాన్)ను గురువారం ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మసీదులు, ఈద్గాలకు వెళ్లి సామూహికంగా ప్రార్థనలు చేశారు. ఈద్ ముబారక్ అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. సిద్ధిపేట రోడ్డులోని ఈద్గా వద్ద నిర్వహించిన సామూహిక ప్రార్థనల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఖాజామమోనుద్దిన్, దస్తగిరి, గుంషావలి, రహమతుల్లా, కమర్, యాకూబ్‌పాషా పాల్గొన్నారు. నర్మెట మండలంలో జరిగిన ప్రార్థనల్లో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్ పాల్గొన్నారు. లింగాలఘనపురంలో జరిగిన కార్యక్రమంలో ఎండీ అఫ్జల్‌మియా, ఇనూస్, ఈసుబ్,గౌస్, జలీల్, ఆబిద్, అజ్జూ, అన్వర్, బాషుమియా, దస్తగిర్, పాషా పాల్గొన్నారు. రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి, కిలాషాపురం, పతేషాపురంలో ముస్లింలు ప్రార్థనలు చేశారు. మదీనా మజీద్ అధ్యక్షుడు బషీరుద్దీన్, కార్యదర్శి రఫీ, మహ్మద్ బాషుమియా, సాదిక్, అబ్బాస్, మహ్మద్ దస్తగిరి, నవాబు, సర్వర్ మియా, యూసఫ్, అఫ్జల్ పాల్గొన్నారు. జఫర్‌గఢ్‌లోని జామా మసీద్‌లో ముస్లింలు ప్రార్థనలు చేసిన అనంతరం గ్రామంలో బ్యాండ్ మేళాలతో ఈద్గా వద్దకు చేరుకుని పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెంలో షేక్ బందగీ ప్రాంగణంలో మతగురువు ఇనాయత్ రసూల్ ఆధ్వర్యంలో ముస్లింలు ప్రార్థనలు చేశారు. గులాం రసూల్, కమాల్‌సాహెబ్, ఖాసీం సాహెబ్, మహ్మద్ అన్వర్, యాకూబ్ పాషా, ఖలీల్ పాషా, మజర్ పాషా పాల్గొన్నారు. బచ్చన్నపేట మండలం చిన్నరామన్‌చర్లలో మాజీ సర్పంచ్ ఎండీ ఖలీల్‌బేగంఆజాం, ఆలింపూర్‌లో ఎంపీటీసీ ఎండీ మసూద్, బచ్చన్నపేటలో మాజీ కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జనగామ మండలంలో ముస్లింలకు ఎంపీపీ మేకల కలింగరాజు, జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, మండల పార్టీ అధ్యక్షుడు బూరగోని యాదగిరి గౌడ్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు చినబోయిన రేఖ, మాజీ రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు బూరెడ్డి ప్రమోద్ రెడ్డి, మండల కార్యదర్శులు నిమ్మల స్వామి, ఎడ్ల శ్రీనివాస్, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షురాలు బొల్లం శారద శుభాకాంక్షలు తెలిపారు. పాలకుర్తిలోని ఈద్గా వద్ద మౌలానా మాశుకర్ అలామ్ ముస్లింకు బోధనలు చేశారు. సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సై సాయిప్రసన్నకుమార్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, జామ మజీద్ అధ్యక్షుడు ఎండీ సర్వర్ ఖాన్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ సలీమ్, ఎండీ అబ్బాస్ అలీ, ఎండీ వహీద్, ఎండీ సలామ్, ఎండీ అబ్బాస్, ఎండీ అలీ పాల్గొన్నారు. కొడకండ్లలోని జమా మసీద్‌లో అధ్యక్షుడు గులామ్ గౌస్, ఉపాధ్యక్షుడు మహ్మద్ షన్న, ఆసీఫ్, జబ్బర్ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు నిర్వహించారు.

చిన్నపెండ్యాలలో ఇఫ్తార్ విందు

చిల్పూరు, ఏప్రిల్ 11 : మండలంలోని చిన్నపెండ్యాలలో గురువారం సాయంత్రం మహ్మద్ ఇమ్రాన్ ఇంటి వద్ద ఇఫ్తార్ విందు నిర్వహించారు. స్టేషన్ ఘనపూర్ ఇన్‌చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, పార్టీ మండల ఇన్‌చార్జి తీగల మహేందర్, అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

మహాత్మా జ్యోతిరావు పూలేకు నివాళి

జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు

జనగామ చౌరస్తా/పాలకుర్తి/నర్మెట/రఘునాథపల్లి/బచ్చన్నపేట, ఏప్రిల్ 11 : మానవ హక్కులు, స్త్రీ విద్య ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. దళిత, గిరిజన, బహుజన సంఘాల నాయకులు బొట్ల శ్రీనివాస్, మల్లిగారి రాజు, మంద రమేశ్, తిప్పారపు విజయ్, ఉపేందర్, నీలం భాస్కర్, రాజు, మచ్చగిరి, ప్రవీణ్, నరేశ్ పాల్గొన్నారు. అలాగే, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి బొట్ల మహేశ్, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్, నాయకులు నీర్మాల భాస్కర్, సందెన రవీందర్, దర్శనాల రవి, సోమరాజు, ఉదయ్ కిరణ్, రాము, బాల్‌నర్సయ్య, శివాజీ పాల్గొన్నారు. కాగా, జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అధికారులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో, ఇన్‌చార్జి డీపీవో అనిల్ కుమార్, డీఏవో వినోద్ కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, డీఈవో రాము, డీడబ్ల్యూవో జయంతి, ఉపాధి కల్పన అధికారి ఉమారాణి, పరిశ్రమల శాఖ అధికారి రమేశ్ పాల్గొన్నారు. ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ నర్సయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కలువల శ్రీనివాస్, డాక్టర్ రవిప్రసాద్, డాక్టర్ గాయత్రి, ఎస్ రాజేశ్ కుమార్, శైలజ, శ్రీనివాస్, నళిని, కల్పన, సంధ్య, మధు, గణేశ్ పాల్గొన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి పులి గణేశ్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సంఘీ వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య, డాక్టర్ జీవై సోమయ్య పాల్గొన్నారు. అలాగే, పలు పార్టీల ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. గుమ్మడిరాజుల సాంబయ్య, మాజీ సర్పంచ్ కమ్మగాని ఆంజనేయులు, కమ్మగాని వెంకన్న, మూల వెంకటేశ్వర్లు, బిజ్జల సోమన్న, చిట్యాల సోమన్న, చిట్యాల శ్వేత, దుంపల సంపత్, చేరిపల్లి అశోక్, మోలుగూరు యాకయ్య, గాదెపాక భాస్కర్, బైరు భార్గవ్, నల్లమాస రమేశ్, పెనుగొండ రమేశ్, నారగోని ఎల్లయ్య, బైకానీ ఐలేశ్, పూజారి అశోక్ పాల్గొన్నారు. నర్మెటలోని ప్రధాన చౌరస్తాలో పూలే చిత్రపటానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘాల నేత ఎనుగుల వెలంగిణి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, మాజీ సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నక్కల రవి, ప్రవీణ్‌రెడ్డి, మహేశ్, కుమార్, సదానందం, యాదగిరి పాల్గొన్నారు. రఘునాథపల్లిలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శాగ కైలాసం, కోడిదేటి శంకర్, తాడూరి నర్సయ్య, జిట్టో వీరస్వామి, జీడికంటి రాజ్‌కుమార్, అంజయ్య, వెంకటస్వామి, మస్సి చంద్రమౌళి, సురేశ్, సుదర్శన్, నరేందర్, సుధాకర్, బొక్క రాంచంద్రారెడ్డి, ఉమ్మగోని నర్సయ్య, గుగులోత్ కొంరెల్లి, మచ్చ అబ్బయ్య, తాళ్లపల్లి ఎల్లయ్య, సుంచు సురేందర్ పాల్గొన్నారు. బచ్చన్నపేటలో మాల మహానాడు వర్కింగ్ జిల్లా అధ్యక్షుడు మల్యాల బాల్‌నర్సయ్య, తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర ప్రచార కార్యదర్శి తేలుకంటి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి, సీనీయర్ నాయకుడు బేతి శ్రీధర్ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. పలు పార్టీల నాయకులు గోవర్ధన్‌రెడ్డి, యాదగిరి, పిల్లి ఆంజనేయులు, గోలి బుచ్చిరాజు, కొయ్యడ శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్, నాయకులు అల్వాల నర్సింగరావు, నల్లగోని బాలకిషన్, ఎల్లయ్య, బాస్కర్, వెంకట్, మల్లేశ్, ప్రశాంత్, కుమార్, ఆంజయ్య, సిద్దులు, ప్రేమ్‌కుమార్, పాకాల కుమారస్వామి, కిష్టయ్య, మహేశ్ పాల్గొన్నారు.

జనగామ చౌరస్తా, : పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నర్మెట : పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రఘునాథపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు

పాలకుర్తి : పూలే జయంతిలో పాల్గొన్న నాయకులు

మిత్రుడికి ఆర్థికసాయం

బచ్చన్నపేట, ఏప్రిల్ 11 : మండలంలో 1984-85 పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు తమ స్నేహితుడికి ఆర్థిక చేయూతనందించారు. తోటి స్నేహితుడు బీరప్ప అనారోగ్యంతో బాధపడుతుండగా మండలంలోని ఇటికాలపల్లి గ్రామంలోని అతడి ఇంటికి వెళ్లి పూర్వవిద్యార్థులు సమకూర్చిన రూ.40 వేలను గురువారం అందజేశారు. అతడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే, బీరప్ప కూతుళ్ల పెళ్లికు కూడా తమవంతు సాయం చేస్తామని ప్రకటించారు. అనంతరం చిన్నరామన్‌చర్లలో మరో స్నేహితుడు గాదెపాక లక్ష్మయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా అతడిని కూడా పరామర్శించారు. తేలుకంటి మురళి, బొమ్మెన కేశవర్ధన్, భాస్కరుని పృథ్వీరాజ్, పెరుమాళ్ల యాదగిరి, కొలుగూరి రాములు, సుధాకర్‌రెడ్డి, తేలుకంటి వేణు, ఉప్పలోజు రవిచంద్ర, సత్యనారాయణ, కోన రాజమౌళి, బల్లెపు యాదగిరి, మహేందర్ పాల్గొన్నారు.

ఇటికాలపల్లిలో మిత్రుడికి ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

గానుగుపహాడ్‌లో హనుమాన్ భక్తులకు అన్నదానం చేస్తున్న పాషా

హనుమాన్ భక్తులకు ముస్లిం అన్నదానం

జనగామ రూరల్, ఏప్రిల్ 11 : మండలంలోని గానుగుపహాడ్‌లో పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం యువకుడు పాషా గురువారం గ్రామంలోని హనుమాన్ భక్తులకు అన్నదానం చేశాడు. స్వయంగా భక్తులకు వడ్డించి, వారు భిక్ష చేసిన తర్వాత వాటిని తీసివేశాడు. ప్రతి ఒక్కరూ కులమతాలకతీతంగా కలిసి ఉండాలని కోరారు. దీంతో గ్రామస్తులు పాషాను అభినందించారు.

పాలకుర్తి:సోమేశ్వరస్వామికి వెండి నక్షత్ర హారతి సమర్పిస్తున్న భక్తుడు

వెండి నక్షత్ర హారతి అందజేత

పాలకుర్తి,ఏప్రిల్11: సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి వారికి రూ.53వేల విలువైన 665 గ్రాముల వెండి నక్షత్ర హారతిని గురువారం భక్తుడు సమర్పించినట్లు ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. పాలకుర్తికి చెందిన రాపాక సోమన్న, పారిజాతం తమ కుమారులు సందీప్, పృథ్వీరాజ్‌తో కలిసి ఆలయానికి వెండి నక్షత్ర హారతిని అందజేశారు. కార్యక్రమంలో అర్చకుడు దేవగిరి అనిల్‌శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మయ్యకు ఉగాది పురస్కారాన్ని అందజేస్తున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

గడ్డం సమ్మయ్యకు కిన్నెర ఆర్ట్స్ సన్మానం

దేవరుప్పుల, ఏప్రిల్ 11 : కిన్నెర ఆర్ట్స్ సంస్థ 47వ వార్షికోత్సవం పురస్కరించుకుని హైదరాబాద్‌లోని కళావేదికలో క్రోధి నామసంవత్సర ఉగాది పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన గడ్డం సమ్మయ్యను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. కిన్నెర ఆర్ట్స్ గురువారం ఏర్పాటు చేసిన వేడుకలో ముఖ్యఅతిథుగా పాల్గొన్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ కేవీ రమణాచారి చేతుల మీదుగా గడ్డం సమ్మయ్య పురస్కారం అందుకున్నారు.

'ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి'

దేవరుప్పుల, ఏప్రిల్ 11 : పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి సూచించారు. ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న సీఆర్‌పీఎఫ్ 39వ బటాలియన్ జవాన్లకు స్థానిక పరిస్థితులు, విధులపై సీఐ పలు సూచనలు ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై వాహన తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై చెన్నకేశవులు, హెడ్‌కానిస్టేబుళ్లు శ్రీనివాస్, సదయ్య, శ్యాంసుందర్, పీసీలు అశోక్, భాస్కర్, యాకయ్య పాల్గొన్నారు.

వెంకటేశ్వరపల్లెలో వాహనాల తనిఖీలు

చిల్పూరు, ఏప్రిల్ 11 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని వెంకటేశ్వరపల్లెలో గురువారం చిల్పూరు ఎస్సై ముత్యం రాజేందర్ వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు, ప్రయాణికులు రూ.50 వేల కంటే ఎక్కువ నగదుతో ప్రయాణం చేస్తే రుజువులు చూపించాలన్నారు. లేకపోతే డబ్బును సీజ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై జయకుమార్, హెడ్‌కానిస్టేబుళ్లు యాదగిరి, కుమారస్వామి, వీరన్న పాల్గొన్నారు.

'108'లో మహిళ ప్రసవం

108లో మగ బిడ్డకు జన్మనిచ్చిన ప్రవళిక

దేవరుప్పుల, ఏప్రిల్ 11 : నిండు గర్భిణిని జనగామ జిల్లా కేంద్రంలోని మాతాశిశు వైద్యశాలకు 108 వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటినొప్పులు ఎక్కువ కావడంతో 108 సిబ్బంది డెలివరీ చేశారు. ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చింది. మండలంలోని ధర్మగడ్డ తండాకు చెందిన గర్భిణి ప్రవళికకు రెండో కాన్పుకాగా, పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరిన అంబులెన్స్ టెక్నీషియన్ బిల్ల రాజు, డ్రైవర్ ఎం రమేశ్ ఆమెను జనగామలోని ఎంసీహెచ్‌కు తరలిస్తున్నారు. కాగా, వాహనం నెల్లుట్ల సమీపంలోకి చేరగానే ప్రవళికకు నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో సిబ్బంది ఆమెకు ప్రసవం చేయగా మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉండగా వీరిద్దరిని వైద్య పరీక్షల నిమిత్తం ఎంసీహెచ్ తరలించారు.

రెండు నెమళ్లు మృతి

బచ్చన్నపేట, ఏప్రిల్ 11 : మండలంలోని బండనాగారం గ్రామ సమీపంలో రెండు నెమళ్లు మృతి చెందాయి. గురువారం గ్రామ సమీపంలో రెండు నెమళ్లు మృతిచెంది కనిపించాయి. దీంతో వాటి ని ఎవరైనా చంపేశారేమోనని గ్రామస్తు లు అనుమానం వ్యక్తం చేశారు. గ్రామం పరిసర ప్రాంతంలో నెమళ్లు ఎక్కువగా సంచరిస్తున్న క్రమంలో రెండు మృత్యువాత పడడంపై విచారం వ్యక్తం చేశారు. నెమళ్ల రక్షణకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈద్గా నిర్మాణం

బచ్చన్నపేట, ఏప్రిల్ 11 : మండలంలోని ఆలింపూర్ ఎంపీటీసీ ఎండీ మసూద్ తన తల్లిదండ్రులు ఆబీదాబేగం, హాశీంల జ్ఞాపకార్థం గ్రామంలో ఈద్గాను నిర్మించారు. ఏటా రంజాన్, బక్రీద్ సందర్భంగా గ్రామంలో ముస్లింలు చెట్టుకింద నమాజ్ చేసేవారు. దీంతో ముస్లిం కోసం ఆయన తన సొంత ఖర్చుతో ఈద్గాను నిర్మించారు. గురువారం రంజాన్ సందర్భంగా ఆక్కడే ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసూద్‌కు, ఆయన కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మత పెద్దలు రావూల్, అమీన్, ఇక్బాల్, అక్బర్, మక్బూల్, మదార్, నూరి, చాన్, పాషా, నన్నెమియా, హసేన్, వసీమ్, ముజ్జు, పాషా, నాగుల్‌మీరా, గుంషాల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

బచ్చన్నపేట, ఏప్రిల్ 11 : మండలంలోని కట్కూర్ గ్రామంలో